కాప్రా: సర్దార్ వల్లభాయ్‌పటేల్ పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా నియమితులైన సీనియర్ ఐపీఎస్ అధికారి అమిత్‌గార్గ్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబాటెంపుల్ మల్లయ్య ఉన్నారు.

ఘనంగా డాక్టర్ భద్రారెడ్డి జన్మదిన వేడుకలు

కీసర, సెప్టెంబర్ 24: మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి తనయుడు బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ చామకూర భద్రారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా డాక్టర్ భద్రారెడ్డిని మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తటాకం భానుశర్మ, బీఆర్ఎస్ సీనియర్ నేత గుర్రం శ్రీధర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీన్‌కుమార్, గ్రామకమిటీ అధ్యక్షులు చినింగని బాల్‌రాజ్, మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, గ్రామ సెక్రటరీ రాగుల గణేశ్, యువ నాయకులు రమణారెడ్డిలతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మచ్చ బొల్లారం డివిజన్ బటన్‌గూడ సప్తగిరి ఎన్‌క్లేవ్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఇంటిని కూల్చి వేసిన అధికారులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 24: రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఓ ఇంటిని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. మంగళవారం మచ్చ బొల్లారం డివిజన్ బటన్‌గూడ సప్తగిరి ఎన్‌క్లేవ్‌లో మూడు ఫీట్ల రోడ్డును ఆక్రమించినట్లు స్థానికులు సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. పూర్తి స్థాయిలో సర్వే చేసిన అధికారులు జోనల్ కమిషనర్‌కు నివేదించారు. మూడు ఫీట్ల రోడ్డును ఆక్రమించి ఇంటిని నిర్మించారని, వెంటనే స్వయంగా తొలగించుకోవాలని ఇంటి యజమాని రాధకు నోటీసులు జారీ చేశారు. అయితే ఇంటి యజమాని తొలగించక పోవడంతో అల్వాల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు.

గోధుమకుంటలో సమస్యలు పరిష్కరించాలి

కీసర, సెప్టెంబర్ 24: మండల పరిధిలోని గోధుమకుంట గ్రామం నాగారం మున్సిపల్‌లో విలీనమైనందున స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరతూ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డిని ఆ గ్రామస్తులు మంగళవారం కలిసి విన్నవించారు. స్పందించిన చైర్మన్ తాను స్వయంగా గోధుమకుంటతో పర్యటించి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

కాప్రా, సెప్టెంబర్ 24: సోమవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా చర్లపల్లి డివిజన్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మంగళవారం పరిశీలించారు. ఐజీకాలనీ వంతెన దగ్గర వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు, ఇతర ప్రాంతాలను పరిశీలించి మరమ్మతు చర్యలు దగ్గరుండి జరిపించారు. కల్వర్టుల్లో వ్యర్థాలు, చెత్తను జేసీబీతో తొలగింపజేశారు. రోడ్లపై మట్టి వ్యర్థాలను తొలింపజేసి నాలాలో నీరుసాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ, యుజీడీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

హిందీ భాషపై పట్టు సాధించాలి

హిందీ భాషాధికారి సంతోష్‌ను ఘనంగా సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 24: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు హిందీ భాషపై పట్టు సాధించాలని హిందీ భాషాధికారి సంతోష్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీవిద్యార్థులకు పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ, తృతీయ గెలిచిన విద్యార్థులకు హిందీ అధ్యాపకుడు డాక్టర్ గోపి బహుమతులను అందజేశారు.

367 కుక్కలకు వ్యాక్సినేషన్

వ్యాక్సినేషన్‌ను పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, కమిషనర్ నాగిరెడ్డి

మేడ్చల్, సెప్టెంబరు 24: మేడ్చల్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా 367 కుక్కలకు వాక్సిన్లు వేశారు. బ్లూ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని మున్సిపాలిటీ చైర్‌పర్సన్, కమిషనర్ నాగిరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు తప్పకుండా యజమానులు వాక్సిన్ వేయించాలని సూచించారు. వ్యాక్సిన్ వేసిన బ్లూక్రాస్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యురాలు ఆరే గీత, నాయకులు మర్రి నర్సింహారెడ్డి, ఈతం జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

హేమంత్‌కుమార్ (ఫైల్)

కీసర, సెప్టెంబర్ 24: వ్యక్తి అదృశ్యమైన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య కథనం ప్రకారం.. మండల పరిధి అహ్మద్‌గూడలో నివాసం ఉంటున్న సురమ్ హేమంత్‌కుమార్ ఈనెల 23న పనుల నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాలేదు. ఆయన భార్య లత అతని ఫోన్‌కు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ అని వచ్చింది. ఆయన కోసం వెతికినా ఫలితం లేకపోవడతో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తడి,పొడిచెత్త నిర్వహణపై అవగాహన కల్పించాలి

పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి దిలీప్‌కుమార్

శామీర్‌పేట, సెప్టెంబర్ 24: ఉమ్మడి శామీర్‌పేట మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలపై మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. తూంకుంట మున్సిపాలిటీలో తూంకుంట మున్సిపాలిటీలో ఐటీసీ సంస్థ ఘన వ్యర్థాలు నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ నిర్వహించారు. అదే విధంగా మూడుచింతలపల్లి మండలం కేశవరం గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో జిల్లా మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాలు, తడి పొడి చెత్త సేకరణ, పాఠశాలల్లో ర్యాలీలు, ఉపన్యాస, వ్యాసరచన పోటీలు ద్వారా అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహకార సంఘాల ద్వారా గ్రామాల్లో చెత్త సేకరణ తడి,పొడి నిర్వహణపై అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో సాంబశివరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవో వత్సలాదేవి, పంచాయతీ అధికారి మంగతాయారు, పంచాయతీ కార్యదర్శులు, తూంకుంట మున్సిపాలిటీలో డీఈఈ సునీత, మేనేజర్ శ్రవణ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక రాజవెల్లి, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ కన్నేశ్వర్‌రావు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆరోగ్య భద్రతే ధ్యేయం

జవహర్‌నగర్: కార్మికుల ఆరోగ్య భద్రతే ధ్యేయమని కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమిషనర్ ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సుష్మ

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సెయింట్ పీటర్స్‌లో..

మేడ్చల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ఆవరణలో పారిశుధ్య పనులు నిర్వహించారు. ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను సేకరించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, డైరెక్టర్ సరోజా రెడ్డి, అనురాగ్ రెడ్డి, పీఆర్వో రవిసుధాకర్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో..

రామంతాపూర్: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, ఔషధ మొక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు.ఎన్ఎస్ఎస్ చైర్‌పర్సన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ,మాదక ద్రవ్యాల అక్రమ వినియోగం బహుళ అంతస్తుల భవనాలో దాచిన రహస్య కెమెరాలపై అవగాహన, మహిళలపై వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జె.విశ్వనాథ్‌కుమార్,వైస్ పిన్సిపాల్ డాక్టర్ రవిప్రసాద్, సభ్యులుఎస్. రాజశ్రీ, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, చంద్రసాగర్, దామోదర్, షకీలా పాల్గొన్నారు.

ఉప్పల్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతాహీ సేవలో పాల్గొన్న విద్యార్థులు

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెక్కులను అందజేస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి.

మేడ్చల్, సెప్టెంబరు 24 : మేడ్చల్ మున్సిపాలిటీకి 2వ వార్డుకు చెందిన లక్ష్మీభాయికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరైంది. అనారోగ్యంతో లక్ష్మీబాయి చికిత్స పొందాల్సి రావడంతో సీఎం సహాయ నిధికి ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా ఆమెకు రూ.60వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కును మంగళవారం బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, బీసీసెల్ అధ్యక్షుడు మండల రవికుమార్, వార్డు అధ్యక్షుడు ఈశ్వరయ్య ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, సంతోష్‌కుమార్,ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్ ప్రభు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

ఘట్‌కేసర్: సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి మంగళవారం అందజేశారు.పోచారం మున్సిపాలిటీకి చెందిన కె.మల్లీశ్వరీ రూ.60.000, ఎన్.రేఖ రూ.27000,బి.ప్రమీల రూ.24 000,పి.ఎల్లయ్య రూ.13.500,చక్రపాణి రూ.9000 చెక్కులను పేద ప్రజలు సీఎంఆర్ఎఫ్‌ను ఉపయోగించుకోవాలని చైర్మన్ కొండల్‌రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

పాట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చొద్దు

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 24 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని కోరుతూ మంగళవారం మల్కాజిగిరి శ్రీవాసవి ఆర్య వైశ్య సేవాసమితి ఆధ్వర్యంలో మల్కాజిగిరి డిప్యూటీ ఎమ్మార్వోను, ఆర్డీవో ఏవోను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కలిసినవారిలో శ్రీవాసవి ఆర్యవైశ్య సేవాసమితి అధ్యక్షుడు తాటి పల్లి శ్రీనివాస్ రావు, చైర్మన్ పోకాల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కే. నర్సయ్య, సభ్యులుఏ మద్ది శ్రీనివాస్, అల్‌దే శ్రీనివాస్, ఐత శ్రీనివాస్, టి నాగయ్య తదితరులు ఉన్నారు.

మల్కాజిగిరి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆర్యవైశ్య సభ్యులు

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కండ్లకోయలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో అవగాహన కల్పిస్తున్న బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు

మేడ్చల్ రూరల్, సెప్టెంబర్ 24: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించి, బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ శంకర్ రాజు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో పోలీస్ ట్రైనీ విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు డ్రైవింగ్ లైసెన్ తీసుకోవాలని కోరారు. లైసెన్‌లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానాతో పాటు మూడు నెలల జైలు తప్పదని తెలిపారు. ఈ సంవత్సరం డ్రైవింగ్ లైసెన్ లేని 1530 మందికి బేగంపేటలోని టీటీఐలో కౌన్సెలింగ్ ఇచ్చామని చెప్పారు. యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, రాంగ్ సైడ్ డ్రైవింగ్‌తో ఎక్కువ ప్రమాదాలు జరిగాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, బైక్ నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చున వ్యక్తి సైతం హెల్మెట్ ధరించాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన డిపార్ట్‌మెంట్‌లో ఉన్న మన మందరం ముందుగా ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర బాబు, చీఫ్ లా ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ లా ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, పోలీస్ ట్రైనీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదాయ పెంపు మార్గాలపై దృష్టి సారించాలి

మున్సిపాలిటీ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్, సెప్టెంబరు 24 : ఆదాయ పెంపు మార్గాలపై దృష్టి సారించాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశం చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో సౌకర్యాల కల్పన, అభివృద్ధికి ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లు, నీటి సరఫరా, విద్యుత్, రోడ్లు,డ్రైనేజీ మరమ్మతులు, సిబ్బందికి జీవిత బీమా కల్పించడం తదితర అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చీర్ల రమేశ్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ఉండే సమస్యలపై పూర్తిగా అవగాహన ఎమ్మెల్యేలు, ఎంపీల కంటే ఎక్కువగా స్థానికంగా ఉండే సర్పంచ్, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లకే ఎక్కువగా ఉంటుందన్నారు. నిధుల కొరత కారణంగా అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. చేసిన పనులకు బిల్లులు రాక టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం బకాయిలను వెంటనే చెల్లించి, కొత్త పనులకు నిధులు ఇవ్వాలని ఆయన కోరారు. ఇటీవల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక డ్రైనేజీ నీరు చెరువులు, కుంటల్లో కలిసి, కాలుష్య కాసారాలుగా మారాయన్నారు. ఒకప్పుడు తాగునీరు అందించిన చెరువులు నేడు మురికి కూపాలుగా మారి దోమలు, ఈగల, గుర్రపు డెక్కతో దుర్గంధ బరితంగా మారాయన్నారు. ప్రభుత్వం డ్రైనేజీ వ్యవస్థను కట్టుదిట్టం చేసి, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని ఆయన సూచించారు.

వెంకన్నకు జామకాయలతో ప్రత్యేక అలంకరణ

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 24 : ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వెలసిన వెంకన్నస్వామికి మంగళవారం జామకాయలతో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ ప్రాంతాలను నుంచి భక్తులు తరలి వచ్చి వెంకన్నస్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎంఈడీ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 24 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రా ములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎం ఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పా రు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ముదిరాజ్‌ల డిమాండ్లను పరిష్కరించాలి

ఏఐసీసీ సెక్రటరీ దీపదాస్ మున్షికి వినతి పత్రం ఇస్తున్న రాష్ట్ర ముదిరాజ్ సంఘం ప్రతినిధులు.

రామంతాపూర్,సెప్టెంబర్ 24 : తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌ల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ముదిరాజ్‌ల ప్రతినిధి బృందం ఏఐసీసీ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి దీపదాస్ మున్షికి,టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలోముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జగన్‌మోహన్ ముదిరాజ్,నాయకులు యదగిరి, మహేందర్‌ముదిరాజ్, ఈశ్వర్,నర్సింగ్‌రావు, కనకయ్య, గణేశ్,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

ఉమేశ్‌చంద్ర (ఫైల్).

శామీర్‌పేట, సెప్టెంబర్ 24: వేర్వేరు కార ణాల తో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగు చూసింది. శామీర్‌పేట గ్రామానికి చెందిన బందెల జ్యోతి రాజుల కొడుకు ఉమేశ్‌చంద్ర ఆలియాస్ చందు(22) డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఆర్థిక స్థితి బాగులేకపోవడం ఆపై అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి ఇంటికి వచ్చి తన గదిలోకి వెళ్లిన చందు మంగళవారం నిద్రలేవలేదని తల్లి కొడుకు తన గదిలోకి వెళ్లి చూశాడు. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మిగత జీవిగా కనిపించాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించగా బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. మరో ఘటనలో జగ్గంగూడ గ్రామానికి చెందిన రాయిమల్లేశ్ (42)వ్యవసా యం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగు లేకపోవడంతో మనస్తాపానికి గురై బాధపడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయం లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఆర్‌వీఎం దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి

తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి తరలివెళ్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 24: కూకట్‌పల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు అధ్వర్యంలో భారీగా బీఆర్ఎస్ పార్టీ నేతలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం లేక పోయిన బీఆర్ఎస్ పార్టీ బలంగానే ఉందని, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి యు వకులు, మహిళలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మారిన పరిస్థితుల దృష్ట్యా.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సైనికుల్లా పని చేయడానికి సద్ధం గా ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తారని, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు నర్సిం హా, తడకల రాజిరెడ్డి, యాదగిరి, మహేశ్, ఎస్‌వీ శెట్టి, రఫీక్, దీపక్, స్వప్నరెడ్డి, లీలమ్మ, జయమ్మ, నిర్మల పాల్గొన్నారు.

రేపు లైట్ హౌస్‌లో జాబ్ మేళా

మాదాపూర్, సెప్టెంబర్ 24: నిరుద్యోగ యువత కోసం జీహెచ్ఎంసీ సహకారంతో చందానగర్ లైట్ హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్‌లో ఈనెల 26న జాబ్‌మేళా నిర్వహించనున్నారు. లైట్ హౌస్ స్కిల్లింగ్ సెంటర్‌లో హైదరాబాద్‌కు చెందిన వివిధ కంపెనీలకు(రిటైల్, బ్యాంకింగ్, లాజిస్టిక్స్, ఫార్మసీ, సేల్స్, ఐటీ, నాన్‌ఐటీ) చెందిన ప్రతినిధులు హాజరై ఎంపిక చేయనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్సీ, ఇంటర్ మీడియట్, డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువత హాజరుకావచ్చు. అభ్యర్థులు ఆధార్‌కార్డ్, రెజ్యుమ్‌లు తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు.ఎంపికైన వారికివారికి రూ.15నుంచి రూ.35వేల వరకు జీతం ఉంటుం దని, వివరాలకు 8688100660నంబర్‌లో సంప్రది ంచాలని కోరారు.

గణితంపై అభిరుచిని పెంపొందించాలి

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 24: విద్యార్థులకు గణితంపై అభిరుచి పెంపొందించే విధంగా తరగతి గదిలో బోధన సాగాలని కూకట్‌పల్లి మండల ఎంఈవో హరిశ్చంద్ర అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్‌లో కూకట్‌పల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, బాచుపల్లి మండలాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(ఎస్ఎఎస్), లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం(ఎల్ఐపీ)లప